

## వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే కేపి నాగార్జున రెడ్డి

2 లో


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

సెప్టెంబర్ : 11 గురువారం సంపుటి : 29 సంచిక : 211


# ఆలయ భూములు కాపాడండి మహాప్రభో...!

### - రామయ్య భూములకు రక్షణ కరువు !



అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 10): ఆలయ భూముల పై డేగల కన్ను పడింది. రాములోరి భూములకు రక్షణ కరువైంది. పాలకులు ఓట్ల కోసం...అధికారులు ఆమ్యామ్యాలకు అలవాటు పడడంతో ఆలయ భూముల కు భద్రత లేకుండా పోయింది.మండలం లో ని దరిమడుగు గ్రామంలో భూమి మీద వచ్చే కౌలు డబ్బులతో స్వామి వారికి కైంకర్యాలు నిర్వహిస్తుంటారు. అయితే భూమి ని కొందరు ఆక్రమించుకొని ఉండడంతో, ఆలయ పెద్దలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మార్కాపురం మండలం ఇడుపూరు ఇలాఖాలో సర్వే నెంబర్ 441 లో 2 ఎకరాల 52 సెంట్లు భూమి గ్రామానికి ఆనుకొని కోదండ రామయ్య భూమి ఉంది. ఆ భూమిని కొంతమంది అక్రమార్కులు ఎంచక్కా నివాస గృహాలు ఏర్పాటు చేసుకున్నారు.మరోపక్క చర్చి నిర్మాణం,అంగన్వాడి పాఠశాల ఇలా సుమారు 30 నుండి 40 సెంట్ల భూమి ఆక్రమణకు గురైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సుమారు సెంటు లక్ష రూపాయలు వేసుకున్నా 30 నుండి 40 లక్షల రూపాయలు రామయ్యకు గండి పడిందని ఇట్లే అర్థమవుతుంది.గత ప్రభుత్వంలో ఓటు బ్యాంకు దెబ్బ తింటుందేమో అని అధికారులు, నాయకులు కన్నెత్తి చూడలేదు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆలయ భూములు ఎక్కడ ఆక్రమించినా కఠిన చర్యలు తప్పవని ఇప్పటికే శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పలుమార్లు హెచ్చరించారు. మరి ఈ గ్రామ రామయ్యకు రక్షణ కల్పిస్తారా ? లేదా వేచి చూడాలి! మరోపక్క హిందూ దేవాలయ భూములను ఎస్సీ కాలనీ వాసులు ఆక్రమించు కోవడం ఏంటి అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో రాజకీయాన్ని అంటగడతారా? లేక దీనిపై ఇప్పటికైనా అధికారులు దృష్టి సారిస్తారా లేదా వేచి చూడాలి!

### ముంపు గ్రామాల పాఠశాలల ను సందర్శించిన

## సర్వశిక్షా ఈఈ



2 లో



## వీఆర్వో పై చర్యలు ఎక్కడ....

### నకిలీ పట్టాల మంజూరులో కీలక పాత్ర పోషిస్తున్న వీఆర్వో..?



- తహసిల్దార్ కార్యాలయంలో ఆయనదే పెత్తనం
- తహసిల్దార్ కనుసన్నల్లో నే సాగుతున్న తతంగం

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 10): నియోజక వర్గంలో తహసిల్దార్ కార్యాలయంలో ఓ విఆర్ఓ పనితీరు మాత్రం పూర్తి స్థాయిలో వివాదాస్పదంగా మారింది. తనకు ఉన్నత స్థాయికి చెందిన అధికార పార్టీ నాయకుల మద్దతు ఉందని, తనపై చర్యలు చేపడితే ఇబ్బందులు పడతారంటూ కార్యాలయ అధికారులను సైతం బెదిరింపులకు గురి చేస్తున్న ఒక విఆర్ఓ కథనం ఇది. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ఆ విఆర్ఓ ఆ మండలంలో ఎక్కడ బాధ్యతలు నిర్వహించిన ముడుపులు లేనిదే మడతవిప్పను అంటూ తన పనితీరును నిర్వహించారు అని

2 లో

## వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే కేపి నాగార్జున రెడ్డి

**మొదటి పేజి తరువాయి ...**

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 10): తాడేపల్లి కేంద్ర కార్యాలయం నందు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిస్థితులను, జగన్ కు వివరించారు.

## వీఆర్వో పై చర్యలు ఎక్కడ....

**మొదటి పేజి తరువాయి ...**

సమాచారం.గడిచిన కొద్ది కాలంగా ఆయన పనితీరు మాత్రం మండలంలో వివాదాస్పదంగా మారింది. చివరకు పిల్లల సర్టిఫికెట్లకు సైతం ముడుపులు ఇస్తేనే పనులు చేస్తానంటూ సర్టిఫికెట్లకు సైతం సంతకాలు పెట్టకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం. గతంలో మండలంలోని ఒక ప్రాంతంలో ఒక విఆర్ఓ బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో అడ్డగోలుగా బాధ్యతలు నిర్వహించిన వీఆర్వో బాధ్యతలు స్వీకరించి నకిలీ పట్టాలను మంజూరు చేసి ఉన్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో పట్టాలనుమంజూరు చేసిన అధికారి ఎవరు అంటూ నిత్యం బాధితులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అలాగే పట్టణంలో ప్రాచీన చరిత్ర కలిగిన గుడి ప్రాంగణ ప్రాంతంలోసైతం సుమారు 65 మందికి నకిలీ పట్టాలను అధిక మొత్తంలో నగదు వసూలు చేసి పట్టాలు మంజూరు చేసి ఉన్నారు. ఈ విషయమై పలుమార్లు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కొండ పోరంబోకు ఎలా పట్టాలు మంజూరు చేస్తారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్న వారిపైనే దౌర్జన్యానికి దిగటం ఆ విఆర్ ఓ కు మాత్రమే చెల్లింది. ఆయన మాత్రం దశాబ్దాలుగా ఇతరుల పేరుపై ఉన్న భూములకు సైతం నకిలీ పట్టాలు మంజూరు చేసి వారు గట్టిగా ప్రశ్నిస్తే కార్యాలయంలో అడగండి నాకేం సంబంధం అంటూ ప్రవర్తించడం విశేషం. ఇటువంటి అధికారికి స్థానిక అధికారులు ఎందుకు మద్దతు తెలియజేస్తున్నారు ఎవరికి అర్థం కాని విషయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి నకిలీ పట్టాల సృష్టికర్తగా పేరుగాంచిన ఆ అధికారిపై చర్యలుచేపట్టాలని ప్రజలకు న్యాయం చేకూర్చాలని ఆ మండల ప్రజానీకం కోరుతున్నారు. మరి అధికారులు స్పందిస్తారా లేక తిలాపాపం తలా పిడికెడు అన్న రీతిలో మాకు కూడా వాటాలు ఉన్నాయని గప్చుప్ అన్న రీతిలో ఉంటారా వేచి చూడాలి.

### ముంపు గ్రామాల పాఠశాలల ను సందర్శించిన సర్వశిక్షా ఈఈ

**మొదటి పేజి తరువాయి ...**

అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్ 10): జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ ఆదేశాల మేరకు సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వెంకటరత్నం,డి ఈ రమణయ్య ,మండల ఇంజనీర్లు తిమ్మారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి 2 ఎస్ వి సి హెచ్. సుబ్రహ్మణ్యం తో కలిసి బుధవారం వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు. ముంపు గ్రామాల్లోని పాఠశాలలు దాదాపు 15 సంవత్సరాల నుంచి ఎలాంటి మరమ్మతులు లేక శిధిలావస్థకు చేరి వర్షాకాలంలో పిల్లలు ఉపాధ్యాయులు భయంతో కాలం వెల్లదీస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందోనని భయంతో ఉపాధ్యాయులు విద్యార్థులు కాలంవెల్లబుచ్చుతుంటే ఈ విషయాన్ని ఇటీవల గ్రామస్తులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరత్నం బుధవారం ముందుగా సుంకేసుల ఎస్సీ స్కూల్లో జిల్లా పరిషత్ పాఠశాలను, ఎంపీపీ ఎస్ సుంకేసుల జనరల్ ను , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుంకేసుల, గుండంచర్ల లోని పాఠశాలలను సందర్శించారు.తాత్కాలిక మరమ్మతులకు కలెక్టర్ కు రిపోర్ట్ ఇవ్వనున్నట్లు తెలియజేశారు.మండల మాజీ ఎంపీపీ సిహెచ్. నాగేశ్వరరావు, గుండం చర్ల స్థానిక నాయకులు విద్యా కమిటీ చైర్మన్ లు గ్రామస్తులు పాల్గొన్నారు. తదుపరి కేజీబీవీ పెద్దారవీడు సందర్శించారు. కేజీబీవీలో ప్రతి రూమును సందర్శించి పరిశీలించారు.టాయిలెట్స్ మెయింటెనెన్స్ బాగాలేకపోవడంతో తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు.

## మార్కాపురం పట్టణ టైలర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్10): క్లాత్ మర్చంట్ అసోసియేషన్ హాలు నందు బుధవారం టైలర్స్ యూనియన్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సీనియర్ యూనియన్ నాయకులు నగలపాటి సుబ్బయ్య నాగిరెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకన్నారు.కమిటీ గౌరవ అధ్యక్షులుగా పీవీ కృష్ణారావు, అధ్యక్షులుగా వడ్డేపల్లి రాము, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ శ్రీను, ఉపాధ్యక్షులుగా ఎస్కె వలి, సహాయ కార్యదర్శిగా మొహద్దీన్, ట్రెజరర్ కంచర్ల ధనుష్ లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా పి మోహన్, పి శివ,పాలూరి కాశి, మాదాల కుమార్, ఎస్ కే జంషీర్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టైలర్స్ ఎవరైనా ఆపదలో ఉంటే వారిని ఆదుకోవడం జరుగుతుందని టైలర్ చనిపోయిన ఎడల మట్టి ఖర్చులకి 5000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని మార్కాపురం పట్టణ టైలర్ యూనియన్ కి సొంత భవనం ఉందని ఆ భవనాన్ని ప్రజల సౌకర్యార్థం సచివాలయానికి ఇవ్వడం జరిగిందని అధ్యక్షులు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణంలోని టైలర్స్ అందరు పాల్గొని జయప్రదం చేశారు.

## రైతులకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంది





### – బిజెపి నియోజకవర్గ ఇంఛార్జి కృష్ణారావు

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 10): మార్కాపురం డివిజన్ పరిధిలో రైతులకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉందని భారతీయ జనతా పార్టీ నాయకులు పివి కృష్ణారావు తెలిపారు. బుధవారం ఆయన సంబంధిత అధికారులు ఏడి బాలాజీ నాయక్, ఏవో బుజ్జి బాయ్ తో వారి కార్యాలయం నందు కలిసి ఎరువులపై ప్రశ్నించగా, డివిజన్ పరిధిలో యూరియా కు ఎటువంటి కొరత లేదని ఆధారాలతో సహా వారు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఎరువుల కొరత లేదని, అది కేవలం ఒక తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉందని అన్నారు. ఎక్కడో జరుగుతున్న పరిణామాలను ఆంధ్ర రాష్ట్రంలో లేవనెత్తి కూటమి ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం గా వైసీపీ నాయకులు లేనిపోని ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.ఎరువుల విషయంలో రైతులు మాత్రం ఆందోళన చెందడం లేదు కానీ వైసీపీ నాయకులు మాత్రం ఆందోళన చెందుతూ నిరసనలు చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియాను ఆయా కేంద్రాల్లో అవసరాలకు మించి నిలువలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, బిజెపి నాయకులు అల్యాకుల సుబ్బారావు, దండేబోయిన రాజు తదితరులు ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఉపరాష్ట్రపతి కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మాగుంట




అగ్ని న్యూస్,ఒంగోలు (సెప్టెంబర్ 10): భారత 15 వ ఉప రాష్ట్రపతి గా ఎన్నికైన సి పి రాధాకృష్ణన్ ను, ఢిల్లీ లోని మహారాష్ట్ర సదన్ భవనంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిరువురూ పలు విషయాలు చర్చించుకున్నారు

## పట్టణ తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షునిగా మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్ ఎంపిక



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్10): తెలుగుదేశం పార్టీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్ ను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నియమించారు.ఈ సందర్భంగా జాబిర్ హుస్సేన్ బేగ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు కల్పించిన ఈ బాధ్యతను పార్టీ అభివృద్ధికి క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని తెలియ పరిచారు.తనకు ఈ అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ కు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కి, కందుల రామిరెడ్డికి, పట్టణ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీంకి, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.పట్టణ మైనారిటీ సెల్ వివరాలుఉపాధ్యక్షులుగా చిన్న కాసింసాహెబ్ ,షేక్ ఖాసిం వలి జనరల్ సెక్రటరీగా షేక్ ఖాసిం సాహెబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అబ్దుల్ కరీం భాష, షేక్ షఫీ, షేక్ నాగుర్ వలి సెక్రటరీలుగా షేక్ దీనావలి, సయ్యద్ మౌలాలి మరియు షేక్ మస్తాన్ వలీ లు ఎన్నిక అయ్యారు.

## బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించడం మంచి సంప్రదాయం



### యం ఈ ఓ లు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్10): మండలంలోని యంపిపియస్ పెద్దబోయల పల్లి పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలనుండి బాధ్యతలు నిర్వర్తిస్తూ ఈమధ్య బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ను,ఉపాధ్యాయులు మేకల శ్రీకాంత్ ను,రజనీ ని యంఇఓలు ఆంజనేయులు, మల్లు నాయక్ లు పాఠశాల సిబ్బంది , గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ప్రధానోపాధ్యాయులు శివ రామ కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యంఇఓ ఆంజనేయులు ముఖ్య అతిధిగా హాజరై జేమ్స్ ప్రభాకర్, శ్రీకాంత్, రజనీ సేవలు కొనియాడారు. శ్రీకాంత్ మండల యం ఎన్ పి గా విశేష కృషి చేశారు. పాఠశాలలో ఆన్ లైన్ రిపోర్టులు, బయోమెట్రిక్ విషయాలు ఎప్పటికప్పుడు పూర్తిచేస్తూ విద్యార్ధులతో పిల్లలతో కలసి వినూత్న బోధనాపద్ధతులలో బోధనతో చిన్నారుల హృదయాలను గెలుచుకోవటమే గాక మండల విద్యాశాఖలో ఆన్ లైన్ రిపోర్ట్ పంపిస్తూ మండలానికి మంచి పేరు తీసుకురావటానికి శ్రీకాంత్ చక్కని కృషిచేశారని అభినందించారు.ప్రధానోపాధ్యాయులు జేమ్స్ ప్రభాకర్ తల్లిదండ్రుల కమిటీ సభ్యులతో స్నేహపూర్వక వాతావరణంలో పాఠశాల నిర్వహించేవారనీ అభినందించారు.యం ఈ ఓ 2 మల్లు నాయక్ మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు , బదిలీ పై వెళ్లిన వారు ఎక్కడ పనిచేసినా విద్యార్ధులను తమ స్వంత పిల్లలుగా భావించి బోధన జరిపాలనీ , అలాంటి వారిని, గ్రామస్తులు , విద్యార్ధులు జీవితాంతం గుర్తుంచుకుంటారనీ అదే మన ఉపాధ్యాయవృత్తికి నిజమైన గౌరవమనీ తెలియ చేశారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు యంఇఓ లు సర్పంచి పాఠశాల సిబ్బంది పూలదండ,శాలువా,షీల్డు తో సత్కరించారు. కార్యక్రమంలో యంఇఓల తో పాటు సర్పంచి వెంకటేశ్వర్లు, ఎస్ యం సి చైర్మన్ గురవయ్య, స్థల దాత చిన్నయ్య ఉపాధ్యాయులు భాగ్యమ్మ, గ్రామ పెద్దలు పాల్గొని అభినందించారు.

## ఎంఈఓ కు ఘన సన్మానం





అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్10): ఉత్తమ ఎంఈఓ పి ఆంజనేయులు ను ఘనంగా సత్కరించారు. స్థానిక కస్తూరిబా విద్యాలయంలో బుధవారం ప్రిన్సిపల్ తిరుమల దేవి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అలాగే పాఠశాలలో ఉత్తమ విద్య బోధన చేస్తున్న మస్తాన్ బి సక్కుబాయి అనిత లను సైతం పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా బోధన వారికి సన్మానం దక్కిందని ప్రతి ఒక్క విద్యార్థిని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యతోనే సమాజ మార్పు జరుగుతుందని విద్య వల్లనే గుర్తింపు వస్తుందని ఆమె తెలిపారు. గురువులు చూపిన బాటలోనే విద్యార్థినులు నడవాలని ఆమె కోరారు. ప్రపంచంలో విద్య ద్వారానే గుర్తింపు లభిస్తుందని ప్రతి ఒక్కరు గురువులను ఆదర్శవంతంగా చూసుకొని వారు చూపిన మార్గంలో నడవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆమెతోపాటు కస్తూరిబా పాఠశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్నిన్యూస్ The Power Of Truth

11 గురువారం , సెప్టెంబర్ 2025

## సేంద్రీయ ఎరువులను వాడి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిద్దాం ప్రకృతిని కాపాడు కుందాం







అగ్నిన్యూస్,తర్లుపాడు(సెప్టెంబర్10): మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామం లో గల మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ బుర్రి చంద్రశేఖర్, తహసీల్దార్ కె కె కిషోర్, వ్యవసాయ అధికారి జ్యోష్న దేవి అధ్యక్షతన జిల్లా బీసీ వెల్ఫేర్ తర్లుపాడు మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన యూరియా ఔట్రిచ్, నల్ల బర్లీ నిషేధం, భూసారం పై వి ఆర్ ఓ లు, పంచాయితీ కార్యదర్సులు, వి ఏ ఓ లకు, ఎరువుల దుకాణ దారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్ నిర్మల జ్యోతి మాట్లాడుతూ యూరియాను అధికంగా ఉపయోగించడం వల్ల నేల సారం తగ్గడం, ఆమ్లత్వం పెరగడం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులకు నష్టం కలగడం వంటి నష్టాలున్నాయి. దీనివల్ల క్రమ క్రమేనపంట దిగుబడి తగ్గి, రైతుల పెట్టుబడులు పెరుగుతాయి. యూరియాను ఎక్కువగా వాడితే నేల ఆమ్ల స్వభావాన్ని సంతరించు కుంటుందనీ తెలిపారు. దీనివల్ల నేల సారం తగ్గి భవిష్యత్తులో పంట దిగుబడులు తగ్గుతాయనీ అధిక స్థాయి పి హెచ్ కారణంగా మొక్కలపై యూరియా హానికరమైన ప్రభావాలను చూపుతుందన్నారు.ముఖ్యంగా పొడి పరిస్థితులలో ఇది మరింత తీవ్రంగా ఉంటుందనీ పంట ఏపుగా పెరగడానికి యూరియాను అధికంగా వాడితే, దీర్ఘకాలంలో దిగుబడులు తగ్గి పెట్టుబడులు పెరుగుతాయన్నారు.పండ్ల తోటలలో యూరియాను ఎక్కువగా వాడితే చెట్లు చనిపోయే ప్రమాదం ఉందనీ, ఈ నష్టాల వల్ల రైతులు ప్రత్యామ్నాయంగా సేంద్రీయ ఎరువుల వైపు దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం ఏఓ జ్యోష్న దేవి మాట్లాడుతూ నల్ల బర్లీ పొగాకు సాగును నిషేదించారని, నర్ల బర్లీ పై ఆసక్తి ఉన్నవారు అటు వెళ్ళకుండా యూరియాను అధికంగా ఉపయోగించడం వల్ల నేల సారం తగ్గడం, ఆమ్లత్వం పెరగడం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులకు నష్టం కలగడం వంటి నష్టాలున్నాయి. దీనివల్ల క్రమ క్రమేనపంట దిగుబడి తగ్గి, రైతుల పెట్టుబడులు పెరుగుతాయి. యూరియాను ఎక్కువగా వాడితే నేల ఆమ్ల స్వభావాన్ని సంతరించు కుంటుంది, దీనివల్ల నేల సారం తగ్గి భవిష్యత్తులో పంట దిగుబడులు తగ్గుతాయి. అధిక స్థాయి పి హెచ్ కారణంగా మొక్కలపై యూరియా హానికరమైన ప్రభావాలను చూపుతుందని, ముఖ్యంగా పొడి పరిస్థితులలో ఇది మరింత తీవ్రంగా ఉంటుంది. పంట ఏపుగా పెరగడానికి యూరియాను అధికంగా వాడితే, దీర్ఘకాలంలో దిగుబడులు తగ్గి పెట్టుబడులు పెరుగుతాయి. పండ్ల తోటలలో యూరియాను ఎక్కువగా వాడితే చెట్లు చనిపోయే ప్రమాదం ఉంది. ఈ నష్టాల వల్ల రైతులు ప్రత్యామ్నాయంగా సేంద్రీయ ఎరువుల వైపు దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం ఏఓజ్యోష్న దేవి మాట్లాడుతూ నర్ల బర్లీ పొగాకు సేద్యం ని నిషేదించారని నర్ల బర్లీ సాగుకు రైతులు వెళ్లకుండా మెట్ట పైరు వేసేందుకు ఆశక్తి చూపాలని అన్నారు. బయోఫర్టిలైజర్ ని వాడాలని కెమికల్ ఫర్టిలైజర్ వాడకాన్ని తగ్గించాలని భూసారం తగ్గకుండా ఉండాలంటే సేంద్రీయ ఎరువులను వాడాలని తెలిపారు.ప్రకృతి వ్యవసాయంచేసేందుకు 500 రూపాయలతో అన్ని రకాల నవ దాన్యాల విత్తనాలతో వ్యవసాయం ద్వారా లాభాన్ని పొందోచ్చు అని తెలిపారు. రైతులకు గ్రామాల్లో అధికారులు ప్రకృతి వ్యవసాయం సేంద్రియ ఎరువుల వాడకం వల్ల ప్రయోజనాలు రసాయన ఎరువుల వల్ల కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు అనంతరం అవగాహన ర్యాలీ నిరహించారు. ఈ కార్యక్రమం లో తర్లుపాడు మండలం లోని పంచాయతీ కార్యదర్సులు, వి ఆర్ ఓ లు, వి ఏ ఓ లు, ఎరువుల దుకాణ దారులు పాల్గొన్నారు.

## రజకులపై దాడిని ఖండించిన గిద్దలూరు రజక సంఘం నాయకులు



అగ్నిన్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్10): శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం కొత్త వలస గ్రామంలో రజకుల పై దాడి, హత్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దాడులను ఖండిస్తూ ప్రకాశం జిల్లా గిద్దలూరు మండల ఎమ్మార్వో ఆంజనేయ రెడ్డికి గిద్దలూరు రజక అభివృద్ధి సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు. రజక సంఘం ప్రెసిడెంట్ పాలక వీటి బాల చెన్నయ్య మాట్లాడుతూ రజకుల పై దాడులు పునరావృతం కాకుండా చూడాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగా రజకుల కు భద్రత, రక్షణ కల్పించాలని ప్రభుత్వం వారు అండగా ఉండాలని, రజకుల ను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ప్రభుత్వ పెద్దలు మా కులానికి అండగా ఉండి, అన్ని విధాలుగా ఆదుకొని న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోగిద్దలూరు రజక అభివృద్ధి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కుంచేపల్లి, దాసళ్ళపల్లిలో పొలం పిలుస్తుంది



అగ్నిన్యూస్,పొదిలి(సెప్టెంబర్10): మండలంలోని కుంచేపల్లి,దాసళ్ళపల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఖరీఫ్ 2025లో సాగు చేస్తున్న ప్రతి పంటను ఈ పంట నమోదు ప్రక్రియ లోనికి తీసుకొని రావాలనీ వ్యవసాయ, ఉద్యాన ,పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు సోషల్ ఫారెస్ట్ అయిన ఈ పంట నమోదు తప్పనిసరి అని ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమని దీని వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని మండలవ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు.కంది పంటలో కలుపు విషయంలో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు.మారుక మచ్చల పురుగు గురించి తెలియజేశారు.పురుగు లార్వా ఆకు పూత, కాయలను గుచ్ఛంగా మార్చి లోపల గూడు చేసి పెరుగుతాయి లార్వా పువ్వు పిందె కాయల్లోనికి వెళ్లి వాటిని డొల్ల చేస్తుంది. కాయలను తొలిచి రంధ్రం వద్ద దీని రొట్టెలు ఉండును. ఈ పురుగు ఎక్కువ కాలం గూడులో ఉండటం లేక కాయ లోపల పెరగడం వల్ల అదుపు చేయడం కష్టమవుతుందని దీని నివారణకు లింగాకర్షణ బుట్టలు ఎకరానికి 10 చొప్పున పంట కంటే ఒక అడుగు ఎత్తులో అమర్చడం వల్ల మగ రెక్కల పురుగు ఆకర్షించడం ద్వారా పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చును పురుగులు తిని పక్షులు వాడటానికి వీలుగా టీ ఆకారపు పగల కర్రలు పెట్టడం వల్ల వీటిపై పక్షులు కూర్చొని పొలంలోని పురుగులను తింటాయి పైరు పైరు కళ్ళ దశకు రాకముందే నుండి జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.పంట వేసిన 30 రోజుల నుండి ప్రతి 10 రోజులు ఒకసారి ఐదు శాతం వేప గింజల కషాయం లేదా వేప నూనె ఐదు మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీరామ్,ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## అధికారులు... ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలి





### – డివిజనల్ అధికారి, మండల స్పెషల్ అధికారి బాలు నాయక్

అగ్నిన్యూస్,మార్కాపురం (సెప్టెంబర్10): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్కాపురం డివిజనల్ అభివృద్ధి అధికారి,మండల స్పెషల్ అధికారి బాలు నాయక్ మండలంలోని రాయవరం కస్తూర్బా గాంధీ పాఠశాల నందు పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖిగా చర్చించారు. అనంతరం నాయుడు పల్లెలోని రైతు సేవ కేంద్రం ను ఆయన తనిఖీ చేసి పలు దస్త్రాలను పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉండి రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అనంతరం మండలంలోని తిప్పాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారుహాస్పిటల్లో ఉన్న వసతులను పరిశీలించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు.అంతేకాకుండా మార్కాపురం పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండు పరిసరాలను మున్సిపల్ కమిషనర్ నారాయణతో కలిసి తనిఖీ చేశారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని బస్టాండ్ లో ఉన్న షాపులు పరిశీలించి ప్రయాణికులకు మెరుగైన వసుతులను ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్ నరసింహులు సూచించారు. అనంతరం మండల అధికారులతో,పాటు హౌసింగ్ బోర్డు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ అధికారి, మండలం స్పెషల్ ఆఫీసర్బాలు నాయక్ వెంట మండల అధికారులు పాల్గొన్నారు.

## పీడిత,కార్మిక వర్గ పక్షపాతి సీతారాం ఏచూరి కి ఘనమైన నివాళి




అగ్నిన్యూస్,మార్కాపురం (సెప్టెంబర్10): సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక మూడో వార్డు నందు సిపిఎం పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి ప్రథమ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సంతాప సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ పీడిత వర్గాల కోసం నిరంతరం పోరాడిన మహానేత ఏచూరి అని అన్నారు. లౌకిక రాజ్యంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, మతోన్మాదానికి,తీవ్రవాదానికి వ్యతిరేకంగా పార్లమెంట్ లోపల బయట అనేక ఉద్యమాలకు పోరాటాలకు నాయకత్వం వహించారని అన్నారు. పేద ప్రజలు కలలుగన్న ఆర్థిక వ్యవస్థ ఏర్పటానికి సమాజ మార్పు రావాలని అది మార్క్సిజం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. దేశంలో ఆర్థిక సమాతలు తీవ్రంగా పెరిగాయని, అసమానతలతో పాటు కులం, మతం నశించినప్పుడే మాత్రమే సమానత్వం సాధ్యమవుతుందని అందుకోసం ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు చేసినప్పుడే ఏచూరి ఆశయాలు కోసం మనందరం ఆయన వారసులుగా ఆయన బాటలో నచ్చినప్పుడే ఘనమైన నివాళి అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పి రూబెన్,జవాజి రాజు,బి కాశయ్య ఎస్కే నన్నేసా, ఎస్.కె మహబూబ్ బాషా, కరిముల్లా, నబి, శేషిరెడ్డి, శ్రీను, జాకీర్, షేక్ ఇనూస్, రెహనా తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డిపో అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వండి



అగ్ని న్యూస్, కనిగిరి (సెప్టెంబర్ 10): ఆర్టీసీ డిపో అభివృద్ధికి  ప్రత్యేక నిధులు మంజూరు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి ఆర్టీసీ డిపో పరిశీలనకు విచ్చేసిన ప్రజా రవాణా శాఖ కమిషనర్, మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్ ద్వారక తిరుమలరావు, నెల్లూరు జోనల్ చైర్మన్సన్నపరెడ్డి సురేష్ రెడ్డిని కనిగిరి ఆర్టీసీ డిపోలో, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ మర్యాద పూర్వకంగా కలిసి వారిని సత్కరించారు.కనిగిరి ఆర్టీసీ డిపో చాలా పురాతనమైనదని,ఆదాయంలో వచ్చే డిపోలల్లో అగ్రగామిగా ఉన్నదని తెలిపారు. ఆర్టీసీ డిపో పై ప్రత్యేక దృష్టి వహించి ప్రత్యేక నిధులు మంజూరు చేసి గ్యారేజీలోని ప్రాంగణమును సిమెంట్ కాంక్రీట్ తో పూర్తి చేయాలన్నారు.యాత్ర ప్రదేశాలైన తిరుపతి మరియు శ్రీశైలం లాంటి ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు చేసి డిపో అభివృద్ధికి సహకరించాలని లిఖిత పూర్వకంగా కోరగా, వారు సానుకూలంగా స్పందించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మండల స్థాయిలో యూరియా అవుట్ రీచ్ ప్రోగ్రాం







అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్10): మండల పరిషత్ సమావేశ మందిరంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు అధ్యక్షతన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల స్పెషల్ ఆఫీసర్ మండల స్థాయి అధికారుల సమన్వయంతో మండలంలోని రైతు సోదరులకు యూరియా లభ్యత, వాడకం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం సాగులో ఉన్న విస్తీర్ణం, పంటల గురించి వివరించారు.మండలంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని అన్ని రైతు సేవ కేంద్రాలలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రైతులు వారి అవసరం మేరకు యూరియా కొనుగోలు చేయాలని తెలియజేశారు. యూరియా అధిక వాడకం వలన చీడపీడలు ఎక్కువగా వ్యాపించి పెట్టుబడి వ్యయం అధికమవుతుందని తెలిపారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా ఉపయోగించడం వలన రైతులకు పెట్టుబడి భారం తగ్గుతుందని తెలిపారు. ఈ రబీ సీజన్ నుండి నల్ల బర్లీ పొగాకుని ప్రభుత్వం వారు నిషేధించారని రైతు సోదరులు ఎవరు కూడా సాగు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని మన నియోజకవర్గంలో కూడా కావలసినంత యూరియా నిల్వలు ఉన్నాయని తాను స్వయంగా పరిశీలించడం జరిగింది అని దీని గురించి రైతులు ఎవరు అపోహలు నమ్మవద్దని రైతులకు సూచించారు. మండలం స్పెషల్ ఆఫీసర్ మొగిలి విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ గౌరవ జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం ఎర్రగొండపాలెం మండలంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేకుండా చూస్తున్నామని, రైతులందరూ కూడా అవసరం మేరకు మాత్రమే యూరియా వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసిల్దార్, కూటమి నాయకులు చిట్టి రెడ్డి వెంగల్ రెడ్డి, తోట మహేష్ నాయుడు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth
11 గురువారం , సెప్టెంబర్ 2025

# మాకు న్యాయం చేయండి.. డ్రైవర్స్ వేడుకోలు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్10): దశాబ్దాలుగా సుమారు 300 మంది వాహన డ్రైవర్లు పట్టణంలో నివాసం ఉంటున్నామని గతంలో సైతం తమకు వాహనాలకు షరతులను నాటి అధికారులు మంజూరు చేసి ఉన్నారని కానీ ప్రస్తుతం ఉన్న రెవెన్యూ అధికారులు తమను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు అంటూ వాహన డ్రైవర్లు పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. సుమారు అంగంట పాటు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గతంలో తమకు నాటి అధికారులు రాళ్లవాగు పరిసర ప్రాంతాల్లో స్థలాన్ని మంజూరు చేసి ఉన్నారని కానీ ప్రస్తుత తహసిల్దార్ మాత్రం స్థలాన్ని మంజూరు చేయడానికి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వారి పేర్కొన్నారు. గడిచిన పది రోజులుగా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వారి పేర్కొన్నారు. ప్రస్తుతం మాత్రం అది తమకు సంబంధించిన స్థలం ఇరిగేషన్ శాఖకు సంబంధించిందని తెలియజేస్తున్నారని మరి ఏ రీతిన ఆ ప్రాంతంలో చర్చి నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారు అంటూ వారు ప్రశ్నించారు. వాగు పోరంబోకు అయితే ఆ ప్రాంతంలో ఎలా చర్చికి అనుమతి ఇచ్చారని వారు ప్రశ్నించారు. ఆ ప్రాంతంలో పూర్తిస్థాయిలో ఆక్రమణలు జరిగి ఉన్నాయని ప్రస్తుత మా ప్రాంతంపై అధికార పార్టీకి చెందిన కొందరు 26/1ఏ ప్రాంతంలో సుమారు 46 ఎకరాలకు సంబంధించిన భూమిని ఆక్రమణలు చేసుకొనడానికి ప్రయత్నాలు చేపట్టి ఉన్నారని వారు ఆరోపణ చేశారు. గతంలోని ఆ భూమిని డ్రైవర్లకు కారు షెల్టర్ కు మంజూరు చేయడానికి చర్యలు చేపట్టినట్లు వారు తెలియజేస్తున్నారు. డ్రైవర్స్ మొత్తం రోడ్డుపై బైఠాయించడంతో స్థానిక సీఐ డ్రైవర్స్ తో మాట్లాడారు న్యాయబద్ధంగా అవకాశం ఉంటే వారికి తగు న్యాయం చేస్తానని హామీఇవ్వడంతో వారు తమ ధర్నాను విరమించుకున్నారు. ఎటువంటి అపోహలకు పాల్పడవద్దని న్యాయంగా అవకాశముంటే తగిన న్యాయం చేస్తానని అధికారులు సైతం తెలియజేశారు. మొత్తం మీద ఈ ప్రాంతంలో కొందరు ప్రభుత్వ భూమిని ముఖ్యంగా వాగు పోరంబోకు భూమిని 46 సెంటర్లను స్వాధీనం చేసుకోవడానికి కొందరు ప్రయత్నాలు చేపడుతున్నారు. న్యాయబద్ధంగానే గతంలో చెప్పిన విధంగా తమకు స్వాధీనం చేయాలని అధికారులను కోరినట్లు వాహనాలు డ్రైవర్లు తెలియజేస్తున్నారు. అసలు వాగు పోరంబోకు భూములలో చర్చిలకు నివాస ప్రాంతాలకు పట్టాలు మంజూరు చేసిన అధికారులు ఎవరు విచారణ నిర్వహించాలని వారు కోరుతున్నారు.

## ఎస్ఐ గా పదోన్నతి పొందిన రామకృష్ణారెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 10): జిల్లాలోని దర్శి పోలీసు స్టేషన్ లో ఏఎస్ఐ గాపనిచేస్తున్న ఆవుల రామకృష్ణారెడ్డి ఎస్సైగా పదోన్నతి పొందారు.పల్నాడుజిల్లాలో ఎస్సైగా నియమించినట్లు ఆవుల రామకృష్ణారెడ్డి తెలిపారు. రెడ్డి, గతంలో మార్కాపురం, తర్లుపాడు తదితర పోలీసు స్టేషన్ లలో సమర్థవంత మైన ఉద్యోగి గాగుర్తింపు పొందారు. ఎస్ఐ గా మంచి పేరు సంపాదించాలని ఆయన సన్నిహితులు,పలువురు పోలీసు సిబ్బంది



# ఘనంగా సూపర్ 6 - సూపర్ హిట్ విజయోత్సవ సంబరాలు



అగ్ని న్యూస్,కనిగిరి(సెప్టెంబర్ 10): సూపర్ 6 - సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమాన్ని కనిగిరి లో వినూత్నంగా నిర్వహించారు. అమరావతి గ్రౌండ్స్ లో బుధవారం ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు సూపర్ సిక్స్ విజయవంతం పై సంబరాలు నిర్వహించారు. ప్రత్యేకంగా ముగ్గుతో భారీ సూపర్ సిక్స్ సింబల్ వేసి మిఠాయిలు పంచుకున్నారు. ప్రధానంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం, స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల ప్ల కార్డులు చేతబట్టి సంబరాలు చేశారు.సీఎం చంద్రబాబు, మహిళలకు సంబంధించిన ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి తెలుగు మహిళలకు అన్నగా, తండ్రిగా నిలిచాడు అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లగల నాయకుడు చంద్రబాబు మాత్రమే అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వినూత్న ఆలోచనలతో రూపుదిద్దుకున్న సూపర్ 6 పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు.ప్రత్యేక ఆకర్షణగా బాబు సూపర్ 6 లోగోను వినూత్న రీతిలో తీర్చిదిద్దారు.ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథం లో పరుగులు పెడుతోందన్నారు. ప్లకార్డులు చేతబట్టి, ఆనందం వ్యక్తం చేస్తూ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ఈ విజయోత్సవ సంబరాలు చేశారు.సూపర్ 6 పథకాలు ఒక్కొక్క పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సూరపరాజు తులసి,దొరసాని,పార్వతి,ధనలక్ష్మి,వజిదా, అరుణ,దుర్గ, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)